నారాయణ ఖేడ్ : పతంగులను ఎగురవేస్తున్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అహీర్ పరశురామ్, నాయకులు

ఆర్సీపురంలో ముగ్గులు వేస్తున్న మహిళలు

పటాన్‌చెరు పట్టణంలో సంక్రాంతి సందర్భంగా గాలిపటాలను అందజేస్తున్న ఎండీఆర్ ఫౌండేషన్ చైర్మన్ పృథ్వీరాజ్

ఘనంగా సంక్రాంతి సంబురాలు

సంక్రాంతి, కనుమ పండుగను పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఇంటి ముందు మహిళలు రంగురంగుల ముగ్గులు వేశారు. గ్రామాల్లో హరిదాసుల వేషధారణ, గంగిరెద్దులతో సందడి చేశారు. పిండి వంటల గుమగుమలతో పాటు ఆకాశంలో పతంగులతో సందడి నెలకొన్నది. ఆయా గ్రామాల యువత కైట్ ఫెస్టివల్‌ను ఉత్సాహంగా నిర్వహించుకున్నారు.

-సంగారెడ్డి నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, జనవరి 15

గుమ్మడిదలలో పతంగులు ఎగురవేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోవర్ధన్ రెడ్డి

జహీరాబాద్ పట్టణంలోని ఆర్యనగర్‌లో ఇంటిపై పతంగులను ఎగరవేస్తున్న యువకులు

రామచంద్రాపురం : తెల్లాపూర్ గేటెడ్ కమ్యూనిటీలో గంగిరెద్దుల సందడి

అమీన్‌పూర్ లో ముగ్గు వేస్తున్న మహిళ

జిన్నారం (బొల్లారం) : ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి

జిన్నారం (బొల్లారం) : పతంగులు ఎగురవేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మునిపల్లి : బుసరెడ్డిపల్లిలో ముగ్గులు వేస్తున్న యువతి,చిన్నారి

మాంజాతో ద్విచక్రవాహనదారుడికి గాయం

పటాన్‌చెరు, జనవరి 15 : పతంగులకు వాడే చైనా మాంజాతో ద్విచక్రవాహనదారుడి గొంతు కోసుకొని తీవ్రగాయమైన ఘటన కర్ధనూర్‌లో చోటు చేసుకుంది. బీడీఎల్ సీఐ స్వామిగౌడ్ తెలిపిన కథనం ప్రకారం.. నగరంలోని సూరారంలో నివసించే వెంకటేశ్ (30) ద్విచక్రవాహనంపై వికారాబాద్‌కు బయలుదేరాడు. కర్ధనూర్ గ్రామానికి చేరుకోగానే మెడకు ఎగిరపచ్చిన గాలిపటం మాంజా చుట్టుకున్నది. వాహన వేగం కారణంగా అతడి గొంతు కోసుకుపోయింది. తక్షణం అప్రమత్తమైన వెంకటేశ్ చేతితో దారాన్ని గట్టిగా పట్టుకుని గొంతు లోతుగా కోసుకొని పోకుండా ఆపాడు. వాహనాన్ని గాయం కారణంగా నిలిపివేయగా స్థానికులు గమనించి అతడిని అంబులెన్స్‌లో చికిత్సకోసం పటాన్‌చెరు పట్టణంలోని దవాఖానకు తరలించారు. పోలీసులకు కుటుంబ సభ్యులెవరు ఫిర్యాదు చేయలేదని సీఐ తెలిపారు.

గ్రామాల వారీగా సర్వే

జహీరాబాద్, జనవరి 15 : రైతు భరోసా పథకం కోసం వ్యవసాయ యోగ్యం గాని భూముల గుర్తింపునకు ఈ నెల 16వ తేదీ నుంచి జహీరాబాద్ మండలంలోని గ్రామాల వారీగా సర్వేలను నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి లావణ్య తెలిపారు. ఈ నెల 16న మండలంలోని జహీరాబాద్, కోత్తూర్ (బి), హోతి (బి), శేఖాపూర్, అల్లిపూర్, 17న జహీరాబాద్, రంజోల్, ఆల్గోల్, సత్వార్, గోవీంద్‌పూర్, అనేగుంట, హుగ్గేల్లి, రాయిపల్లి, 18న రంజోల్, బూచినేల్లి, మల్చేల్మా, తమ్మడ్‌పల్లి, పస్తాపూర్, 19న రంజోల్, బూర్ధిపాడ్, ఖాసీంపూర్, హోతికే, 20న చిన్నా హైదరాబాద్, తుమ్మికుంట గ్రామాల్లో రెవెన్యూ, వ్యవసాయాధికారుల కలిసి సాగులో యోగ్యంలో లేని వ్యవసాయ భూములను గుర్తించారు. ఆ భూముల జాబితాలను ఈ నెల 20వ తేదీ నుంచి 24 వరకు గ్రామ సభల్లో ప్రదర్శించి, అనంతరం ఆమోదం తీసుకున్నారు. అర్హులైన రైతులను ఎంపిక చేసి రైతు భరోసా సాయం ప్రభుత్వం 26న విడుదల చేయనుందని పేర్కొన్నారు.

ఘనపూర్ ఆయకట్టుకు సింగూరు నీరు విడుదల

పుల్కల్, జనవరి15 : ఘనపూర్ ఆయకట్టుకు మండలంలోని సింగూరు ప్రాజెక్టు నుంచి వ్యవసాయ సాగు కోసం బుధవారం ఉదయం 10.30 గంటలకు 0.35టీఎంసీల నీటిని పారుదల శాఖ అధికారులు విడుదల చేశారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రైతులు ఇబ్బందులు కావొద్దనే ఉద్దేశంతో జెన్‌కో నుంచి ఔట్ ఫ్లో రూపంలో 2842 క్యూసెక్యుల నీటిని విడుదల చేసినట్లు ప్రాజెక్టు డిప్యూటీ డీఈ నాగరాజు తెలిపారు. నీటి విడుదల సందర్భంగా ప్రాజెక్టు పరిసర ప్రాంతాల ప్రజలు, గొల్లకారులు, మత్స్యకారులు నది పరీవాహక ప్రాంతం వైపు వెళ్లొద్దని సూచించారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించి సహకరించాలని కోరారు.

అర్హులకు అందేలా చూడాలి

సిద్దిపేట కలెక్టరేట్, జనవరి 15: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సమర్థవంతంగా కార్యాచరణను అమలు చేయాలి మంత్రి కొండా సురేఖ కలెక్టర్లను ఆదేశించింది. బుధవారం మంత్రి కొండా సురేఖ మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు రాహుల్ రాజ్, వల్లూరి క్రాంతి, మనుచౌదరిలతో ఢిల్లీ నుంచి గూగుల్ మీట్ ద్వారా సన్నాహాక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈనెల 26 నుంచి అమలు చేయనున్న నూతన పథకాలను నిబద్ధతో అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని మంత్రి సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు సంబంధించిన పథకాల అమలు విధివిధానాలు, లబ్దిదారుల ఎంపిక, క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై కలెక్టర్లను అడిగి తెలుకున్నారు. రాజకీయ ప్రమేయం లేకుండా, మానవతా ధృక్పథంతో పథకాల ప్రయోజనాలు పేదలకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

రహదారి పక్కనే యథేచ్ఛగా రసాయన వ్యర్థాల పారబోత

కిష్టయ్యపల్లి వెళ్లే రహదారి పక్కనే పారబోసిన రసాయన వ్యర్థజలాలు

జిన్నారం (బొల్లారం)జనవరి 15 : రసాయన పరిశ్రమల నుంచి విడుదల చేస్తున్న వ్యర్థ రసాయనాలను ట్యాంకర్ల ద్వారా రాత్రి సమయాల్లో రోడ్డు పక్కన, వ్యవసాయ భూముల్లో విచ్చలవిడిగా పారబోస్తూ ప్రజల ఆరోగ్యం, పంటలతో పాటు భూగర్భ జలాలను దెబ్బతీస్తున్నారని గడ్డపోతారం గ్రామపంచాయతీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం పంచాయతీ పరిధిలోని కిష్టయ్యపల్లికి వెళ్లే రహదారి పక్కన గుర్తుతెలియని వ్యక్తులు యథేచ్ఛగా పరిశ్రమల వ్యర్థాలను పారబోయడంతో ఘాటైన వాసనలు ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయని స్థానిక రైతులు వాహనదారులు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటనకు బాధ్యులైన వారిపై పీసీబీ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రజా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని గడ్డపోతారం, కిష్టయ్యపల్లి గ్రామస్తులు వాపోతున్నారు.

క్రీడలతో స్నేహపూరిత వాతావరణం

చింతల్‌చెరులో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర, జనవరి 15 : గ్రామీణప్రాంతాల్లో నిర్వహించే క్రీడాపోటీల ద్వారా స్నేహపూరిత వాతావరణం నెలకొంటుందని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం హత్నూర మండలం చింతల్‌చెరులో సీపీఎల్ క్రికెట్ టోర్నీ ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాపోటీల్లో గెలుపోటములు సహజమని ఓటమి గెలుపునకు నాందిగా భావించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింహులు, నాయకులు అంబటి అర్జున్, ముక్కిడిరాములు, శ్యామ్, శేఖర్‌గౌడ్, సాజిద్, శ్రీకాంత్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు సహకరించాలి

కోహీర్, జనవరి15 : జాతీయ రహదారిపై నిరంతరంగా కొనసాగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై గోపతి సతీశ్ కోరారు. బుధవారం మండలంలోని సజ్జాపూర్ గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో దిగ్వాల్, వెంకటాపూర్, మద్రి గ్రామ 65వ జాతీయ రహదారిపై వాహనాల వేగం నియంత్రణ కోసం 64 డ్రమ్ములను విరాళమిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆయా గ్రామాల జాతీయ రహదారిపై డ్రమ్ములను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ తమ వాహనాల వేగాన్ని నియంత్రించుకొని వెళితే ప్రజల ప్రాణాలను కాపాడగలుగుతారన్నారు. అందరూ సురక్షితంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా దాత ప్రసాద్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాందాస్, మాజీ ఎంపీటీసీలు అలీమోద్దీన్, మల్లన్నపాటిల్, నాయకులు రామలింగారెడ్డి, చంద్రప్ప, ముల్తానీ, దుర్గేశ్, ఎక్బాల్, సంజీవరెడ్డి, తదితరులు ఉన్నారు.

దిగ్వాల్ 65వ జాతీయ రహదారిపై డ్రమ్ములను ఏర్పాటు చేస్తున్న ఎస్సై సతీశ్, దాత ప్రసాద్‌రెడ్డి

వైభవంగా అయ్యప్పస్వామి ఆభరణాల ఊరేగింపు

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

అయ్యప్పస్వామి ఆభరణాల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట, జనవరి 15 : అయ్యప్ప స్వామి స్వర్ణాభరణాల ఊరేగింపు మంగళవారం వైభవంగా జరిగింది. అయ్యప్పస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక సంగమేశ్వర్ మందిరంలో అయ్యప్ప స్వాములు ఆభరణాలకు ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపు ప్రారంభించారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అయ్యప్పస్వామి ఆభరణాలను దర్శించుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్పస్వామి కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ధైవమార్గంలో మనశ్శాంతి లభిస్తుందని తెలిపారు. 108 రోజులు దీక్ష చేసిన అయ్యప్ప స్వాములు ఆభరణాలను నెత్తిన పెటుకొని అయ్యప్ప శరణు ఘోషలతో ఊరేగింపు నిర్వహించారు. పుర వీధుల గుండా ఆట పాటలు, కోలాటం, భజనలు, వివిధ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాల మధ్య అయ్యప్పదేవాలయం వరకు ఊరేగింపు జరిగింది. అనంతరం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేసి ఆభరణాలను అలంకరించారు. ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ మహేశ్‌గౌడ్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

విశ్వకర్మ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

గుమ్మడిదలలో విశ్వకర్మ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నేత గోవర్ధన్ రెడ్డి

గుమ్మడిదల, జనవరి 15 : మండల కేంద్రంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు కాసోజీ రవీంద్ర చారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సీజీఆర్ ట్రస్ట్ సభ్యులు సూర్యనారాయణ, జయపాల్ రెడ్డి, కుంటి మల్లేశ్ ముదిరాజ్, వినోద్, విశ్వకర్మ సంఘం నాయకులు కమ్మరిసత్యనారాయణచారి, దామోదర్ చారి, అశోక్‌చారి, లక్ష్మణ్ చారి, మల్లేశ్‌చారి, రమేశ్ చారి, సత్యనారాయణచారి, నరసింహచారి, శివకోటయ్య చారి, వీరాచారి సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

అట్టహాసంగా ముగిసిన క్రికెట్ టోర్నీ

విజేతలుగా నిలిచిన స్టార్ జట్టు సభ్యులకు ట్రోఫీని అందజేస్తున్న గ్రామపెద్దలు

హత్నూర, జనవరి 15 : మండల కేంద్రంలో ఐదురోజులుగా కొనసాగిన క్రికెట్ టోర్నీ బుధవారం అట్టహాసంగా ముగిసింది. సంక్రాంతి సెలవులను పురస్కరించుకొని హత్నూర క్రికెట్ లీగ్-3 ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహించగా, గ్రామానికి చెందిన 8 జట్లు పాల్గొన్నాయి. బుధవారం సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరుగగా స్టార్స్ ప్రథమ స్థానం, చాలెంజర్స్ జట్లు ద్వితీయ స్థానంలో నిలిచాయి. విజేత జట్లకు ట్రోఫీలతోపాటు నగదు బహుమతులు అందజేశారు. మాజీ సర్పంచ్‌లు వీరస్వామిగౌడ్, వెంకటేశం, గ్రామస్తులు దాసుగారి కిష్టయ్య, కిష్టయ్య, అశోక్, మానిక్యరెడ్డి, నరేందర్, వరుణ్, యాదగిరి, శారుల్లా, ఆసిఫ్, నాగ ప్రభుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ఫలితాల సాధనే లక్ష్యం..

- పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ
- ఉత్తమ ఫలితాలను సాధించేందుకు చర్యలు

ఇటీవల న్యాల్‌కల్ పాఠశాలలో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

జహీరాబాద్, జనవరి 15 : ప్రతి ఒక్క విద్యార్థి దశలో కీలకమైన మలుపు పదో తరగతి. అలాంటి పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలనే దృక్పథంతో సంబంధిత శాఖాధికారులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. గతంలో సాధించిన ఫలితాలకన్నా ఈ సారి మరింత ఎక్కవ సాధించాలనే లక్ష్యంలో తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. రానున్న మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకు ఇప్పటి నుంచే పాఠశాలల్లోని చదివే విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని జహీరాబాద్ పట్టణ, మండలంలో 2,534, న్యాల్‌కల్‌లో 416, మొగుడంపల్లిలో 164, కోహీర్‌లో 495, ఝరాసంగంలో 467 మంది విద్యార్థులు కలిసి 4,076 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయా మండలాల్లోని పాఠశాలల్లో ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసి పాఠశాలలో ఉదయం 8.15 గంటల నుంచి 9.15 వరకు, సాయంత్రం 4.15 నుంచి 5.15 వరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఏ రోజు ఏసబ్జెక్టు ఏయే పాఠశాలను బోధించాలో ఉన్నతాధికారుల షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు చెప్పిన సబ్జెక్టుపై తిరిగి విద్యార్థులు తమకు అర్థమైన విధంగా విశ్లేషణ చేస్తున్నారు. అతర్వాత ప్రస్తుతం పునశ్చరణ తరగతులను కొత్తగా నిర్వహిస్తున్నారు. దీని ద్వారా ఇప్పటి వరకు విద్యార్థులు చదివినదంతా ఎంత వరకు గుర్తుందనే విషయంలో సబ్జెక్టుల వారీగా చర్చించుకుంటున్నారు. వారం వారం సబ్జెక్టుల వారీగా పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు రోజుకు ఒక సబ్జెక్టు చొప్పున ప్రాక్టీస్ పరీక్షలను నిర్వహిస్తారు. అందులో వచ్చిన మార్కులను పరిశీలించి చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధవహిస్తారు. ఆ తర్వాత ఫిబ్రవరి 20 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు రెండో విడత ప్రాక్టీస్ పరీక్షలను నిర్వహించాలని ఉన్నతాధికారుల షెడ్యూల్ ప్రకారం పాఠశాలలో ఉపాధ్యాయులు ఆమేరకు బోధిస్తున్నారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులతో ఈ సారి వందశాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యం గా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

మంచి ఫలితాల కోసం అందరం కృషి చేస్తున్నాం..

గతేడాది కంటే ఈ సారి జరిగే పదో తరగతి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి కృషి చేస్తున్నాం. మండలంలోని పాఠశాలల్లో ప్రత్యేక తరగతులను నిర్వహించి సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం. ఈ సారి జరిగే వార్షిక పరీక్షలలో వందశాతం ఫలితాలను సాధించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు పాఠశాలలను సందర్శించి పదో తరగతి పరీక్షలపై విద్యార్థులకు ఉన్న సందేహాలను తొలిగించేందుకు కృషి చేస్తున్నాం.

-మారుతీరాథోడ్, మండల విద్యాధికారి, న్యాల్‌కల్ మండలం

ఖాతాదారులకు మరిన్ని సేవలు

జిన్నారం(బొల్లారం) జనవరి 15 : ఖాతాదారులకు మరిన్ని నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాజు అన్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ పేరు మార్పు జరిగి తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకుగా మారిందన్నారు. ఈ మేరకు ఖాతాదారులకు బ్యాంకు ద్వారా మరిన్ని నాణ్యమైన సేవలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. కాగా జిన్నారం బ్రాంచ్ ఐఎఫ్ఎస్సీ కోడ్ టీజీఆర్బీ 0008110 గా మారిందన్నారు. కొత్త కోడ్ ను ఖాతాదారులు గమనించాలని కోరారు.

సంస్కృతి,సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలి

రామచంద్రాపురం, జనవరి 15 : కూచిపూడిలో దేవిశ్రీచైతన్య లహరి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు రాణిస్తున్నారు. హనుమకొండలో అంజలి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్లాసికల్ మహా నృత్య నిరాజనం కార్యక్రమంలో దేవిశ్రీ చైతన్య లహరి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు క్లాసికల్ మహా నృత్య నీరాజనం నిర్వాహకులు మెమోంటోలు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా డ్యాన్స్ అకాడమీ టీచర్ పద్మజా మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటి నుంచి మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. దేవిశ్రీ చైతన్య లహరి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు అద్భుతంగా కూచిపూడి ప్రదర్శనలు ఇస్తున్నారని చెప్పారు.

సర్టిఫికెట్లతో విద్యార్థులు